జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 02 | జూన్ | 2025 | పేజీలు: 13

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్01: నారాయణపేట జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 2-6-2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందున,సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.





### అవతరణ దినోత్సవ వేడుకలకు
# సర్వం సిద్ధం
### తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, జూన్01(ప్రజాజ్యోతి): జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ..మిగతా 2లో

# పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
### ముడిమ్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



చేవెళ్ల, జూన్ 01(ప్రజా జ్యోతి): పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో..మిగతా 2లో



### దేవుళ్లపై ఒట్లు వేస్తాడు.. ప్రజలకిచ్చిన
# మాట తప్పుతాడు
### ఇదే సీఎం రేవంత్ రెడ్డి నైజాం

మాజీ మంత్రి హరీశ్ రావు

జనుము, జిలుగు విత్తనాలు పంపిణీ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

అందాల పోటీలతో రాష్ట్రానికి చెడ్డ పేరు

ఉద్యమాలలో తిగుల్ ముందుంటుంది

తిగుల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

జగదేవపూర్, జూన్01(ప్రజాజ్యోతి): పూటకో మాట... పూటకో వేషం.. దేవుళ్లపై ఒట్టు వేసి రైతు రుణమాఫీ చేస్తానని రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు తగ్గిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ లో బీఆర్ఏస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై మాట్లాడుతూ రైతులకు జనుము,జిలుగు, ఎరువులు, పత్తి విత్తనాలు పంపిణీ చెయ్యలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సీఏం రేవంత్ రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించి రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నరో లేదా అని అధికారులతో రివ్యూ లు చేసే తిరిక లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల భామల పోటీలు నిర్వహిస్తే ప్రజలకు చేసింది ఏమి లేదని, ఈ పోటీలతో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని విమర్శించారు. రైతులకు రైతు బంధు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఇచ్చిన రైతులకు అసలు ఎగ్గొట్టి కొసరు ఇచ్చారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు పేరుతో రైతుల వద్ద నుంచి క్వింటాళ్లుకు ఐదు కిలోల తరుగు తిస్తున్నారని ..మిగతా 2లో







### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ
# వేడుకల ఏర్పాట్లు పూర్తి
### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ జూన్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా, పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని ..మిగతా 2లో

### ఇందిరమ్మ రాజ్యంలో
# తీరిన
### సొంత ఇంటి కల..!
### చేగూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన..!
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, జూన్ 01(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరు తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ..మిగతా 2లో

# శాంతి భద్రతలకు అందరూ సహకరించాలి
### 1861 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుంది
### జిల్లా ఎస్పీ డి. జానకి




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 1: శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ప్రశాంతతను పెంపొందించేందుకు 01-06-2025 నుండి 30-06-2025 వరకు జిల్లా అంతటా పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పోలీస్ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు. ఊరేగింపులు. ధర్నాలు జరుపరాదు.నిషేదిత ఆయుధములు ..మిగతా 2లో

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



మొదటి పేజీ తరువాయి...

ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇల్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇల్ల నిర్మాణం 60 గజాలలోపు నిర్మించుకోవాలని దశల వారిగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, అలాగే రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అలాగే గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాండు యాదవ్, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, వెంకటేశం గుప్తా, లావణ్య శంకర్, జహంగీర్, పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ నరేందర్, పడాల జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల..!



మొదటి పేజీ తరువాయి...

అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్, వెంకమ్మగూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ, ఎంపీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ గురుజాడ రావు, మాంకాల శ్రీశైలం, వీరేందర్ గౌడ్, రాజశేఖర్, కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నేరేటి రవీంద్ర, భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు అందరూ సహకరించాలి

మొదటి పేజీ తరువాయి...

కత్తులు.చాకులు కర్రలు. జెండా కర్రలు దొడ్డు కర్రలు తుపాకులు ప్రేలుడు పదార్ధములు వాడినట్లు అయితే చట్టరీత్యా నేరం చేసినట్లు అవుతుందని అన్నారు. నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు.ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం గుంపులు గుంపులుగా ఉండరాదు ప్రోగు అవుట వంటివి నిషేధం.రాళ్ళను జమ చేయుట వంటి పని చేయరాదు సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు డీజే లు వంటివి ఈ సమయంలో నిషేధము.నియమ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని తెలిపారు.

# దేవుళ్లపై ఒట్లు వేస్తాడు.. ప్రజలకిచ్చిన మాట తప్పుతాడు



మొదటి పేజీ తరువాయి...

ధ్వజమెత్తారు.సన్న వడ్లకు బోనస్ అని బోగస్ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 1.67 లక్షల ఉద్యోగాలు ఇస్తే, జాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో పది వేల ఉద్యోగాలు ఇవ్వలేక పోయ్యాడని చెప్పారు. ఒక అబద్ధాన్ని కంపిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి వంద అబద్దాలు అడుతున్నారని పేర్కొన్నారు. మూసి సుందరీకరణ పేరుతో మధ్యలోనే చేతులు ఎత్తరన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో భూములు విలువ పెరిగితే రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత భూముల విలువ తగ్గి పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వలన రాష్ట్రం నష్ట పోతుందని తెలిపారు.చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించి పదేళ్ళ నిలబడితే రేవంత్ రెడ్డి పడగొట్టారని చెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు, బీసీ బంధుతో పథకాలతో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ యువ వికాసం పేరుతో వారి కార్యకర్తలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని మండిపడ్డారు.

### ఉద్యమాలకు చిరునామా తిగుల్

తిగుల్ గ్రామం తెలంగాణకి ఆదర్శమని బీఆర్ఎస్ పార్టీకి గ్రామంలో తెలంగాణ భవనం కట్టడం గ్రామ టీఆర్ఎస్ నాయకులకు దక్కిందన్నారు. 17.84 లక్షలు ఖర్చుపెట్టి భవన నిర్మాణం కోసం యువకులు, కార్యకర్తలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. 1969 లో తొలి తెలంగాణ ఉద్యమానికి పోరాటం చేసిన ఘనత కూడా తిగుల్ గ్రామానికి దక్కిందన్నారు.

### సొంత గూటికి మాజీ ఎంపిపి

జగదేవపూర్ టీఆర్ఎస్ మాజీ ఎంపీ బాలాజీ ఎంపీపీ మాలేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధికారం కొలికి రాగానే డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్లో తనకు తగిన గుర్తింపు లేదని నాయకుల తీరుపొట్ల అసంతృప్తి చెంది ఆదివారం తిరిగి సొంత ఇంటికి చేరుకున్నారు మాజీ మంత్రి హరీష్ రావు బాలస్వామి గౌడ్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా బాల సంఘం మాట్లాడుతూ సొంత పార్టీలోనే తమకు గుర్తింపు ఉంటుంది అని సంతోషం వ్యక్తం చేశారు.


### కళాకారుడికి హరీష్ రావు సన్మానం

తిగుల్ గ్రామానికి చెందిన ఉద్యమ కళాకారుడు సాంస్కృతిక సారధి కళాకారుడు పన్నీరు శ్రీనివాస్ కు ఇటీవల డాక్టరేట్, దళితరత్న అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కళాకారుడు శ్రీనివాస్ ను వేదికపై శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. కళాకారుడు శ్రీనివాస్ మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

### బాల్ రెడ్డి సార్ సేవ అమోఘం

తిగుల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావు బాల్ రెడ్డి సేవలను గుర్తించి వేదికపై జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదమూడు ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్య బోధన చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుడు ఊరిలో ఉండడం గొప్పతనమని చెప్పారు. హరీష్ రావు సన్మానం చేయడంతో ఉపాధ్యాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు పాండుగౌడ్, బాలేశం గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, భూమయ్య యాదవ్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాచర్ల నరేష్, సత్యం, కోటయ్య, నాగిల్లి శ్రీనివాస్ రెడ్డి, నూనె కుమార్, కవితా రెడ్డి, నాగరాజు, ఎల్లయ్య, కనకయ్య, మహేష్, ప్రకాష్, ఐలయ్య, కరుణాకర్ రెడ్డి, స్వామి, విజయ్, దుర్గారెడ్డి, గణేష్, మల్లేశం, ఆంజనేయులు, ఈశ్వర్, రాజు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.

## అవతరణ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



మొదటి పేజీ తరువాయి...

ప్రసన్నకుమార్, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర అధికారులు సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జెండా ఆవిష్కరణ , ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రసంగం, శకటాల ప్రదర్శన, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. దయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టరేట్ సూపరింటెండ్లు, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి...

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ వేడుకలకు సందర్భంగా పోలీస్ పేరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమ వివరాలను ఈ సందర్భంగా వివరించారు. సోమవారం ఉదయం 9-40 గంటలకు జిల్లా ఎస్పీ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, ఉదయం 9-45 గంటలకు జిల్లా కలెక్టర్ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల జిల్లా ముఖ్య అతిథి జి చిన్నారెడ్డి గారు ఉదయం 9 గంటల 50 నిమిషాలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 9-52 గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నము వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారని, తదనంతరం ఉదయం 10-00 గంటలకు ముఖ్య అతిథి గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. 10-05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహణ ఉంటుందని,ఉదయం 10-15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ జిల్లాను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.11-00 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఉంటాయని, ఉదయం 11:30 గంటలకు వందన సమర్పణ తో కార్యక్రమం ముగుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలియజేశారు.జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

# కైతపురం జితేందర్ ఆధ్వర్యంలో

# ఆఫీస్ పెట్ డివిజన్ కార్యవర్గ సమావేశం



**శేరిలింగంపల్లి, మే (ప్రజాజ్యోతి):**మియాపూర్ లో భారతీయ జనతా పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,రాజమత అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఈ నేలని, సంస్కృతిని, చరిత్రని, సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అవతరించిన మహనీయురాలు, మహారాణి, మాల్వా సాౖమాజ్య రాజమాత, అహల్యా బాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాల వేసి వందనాలు సమర్పించడం జరిగింది,ఈ సమావేశంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం ప్రకటించడం మరియు రానున్న రోజుల్లో నిర్వహించవలసిన ఇతర కార్యక్రమాలపై సమావేశం నిర్వహించడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ జేపీ నూతన కార్యవర్గంలో నియమితులైన నాయకులకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది,పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులుగా యమ్.వెంకటేశ్వర్లు , టీ.శివాజీ , టీ.ప్రసాద్ పాత్రో ,శివ ముదిరాజ్,,ప్రధాన కార్యదర్శిలుగా ఎన్. జగదీశ్వర్ గౌడ్,వీ.రాజు ముదిరాజ్, కార్యదర్శులు గోపి. గిరీష్మా ,వై.రాజు యాదవ్,సాయి కళా,యమ్. వి. సుబ్బారావు,కోశాధికారిగా ఏ.సుభాష్,కార్యవర్గ సభ్యులుగా విజయ్ కుమార్, రామారావు,సుబ్బారెడ్డి,సాయి హర్షిత, నాగరాణి,రామ్ రెడ్డి,రాజు గౌడ్,ప్రభాకర్ రెడ్డి, అశుత కులకర్ణి,అశోక్ ముదిరాజ్,నరసింహ చారి ,మునికొండ రాజకుమార్,నరేష్ కి నియామక పత్రాలు ఇచ్చి,వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది,అనంతరం హఫీజ్ పేట్ డివిజన్ లో ఎక్కువ సంఖ్యలో బీజేపీ సభ్యత్వం చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి ని శాలువాతో సత్కరించి, మేమంటో ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కే.రాఘవేంద్ర రావు,శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కో - కన్వీనర్ మల్లాపురం మణిభూషణ్ ,హఫీజ్ పెట్ డివిజన్ బిజెపి ప్రభారీ స్వామి గౌడ్,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు వినయ,మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,బీజేపీ డివిజన్ నాయకులు పాలం శ్రీనివాస్,అశోక్ .జి ,కృష్ణంరాజు,మనోజ్ యాదవ్ , నవీన్ కుమార్ , మహేష్ గౌడ్,సంజు గౌడ్, శ్రీకన్న యాదవ్,పోలింగ్ బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జ్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా గౌతమ బుద్ధుడి విగ్రహావిష్కరణ



**రాయికోడ్ జూన్ 1 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో బౌద్ధ బిక్షులు భిక్షు సంఘ పాల్ బంతే గారిచే గౌతమ బుద్ధుడు విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గౌతమ బుద్ధుడు ప్రబోధించినటువంటి ఐదు పంచ సూత్రాలను మానవ జీవితంలో తప్పనిసరిగా పాటించాలన్నారు. మనుషులు అబద్దాలు ఆడకూడదు, నేరాలకు పాల్పడకూడదు,వ్యభిచారం చేయకూడదు ,మద్యపానాన్ని సేవించకూడదు, ఇతరుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని అన్నారు. మనుషులలో పై లక్షణాలు ఆలంబించకపోవడం వలన సమాజంలో అత్యాచారాలు, మానభంగాలు ,దొంగతనాలు, దోపిడీలు,మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క మనిషిలో మార్పు రావాలి అన్నారు. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం ప్రపంచంలో ఎన్నో దేశాల్లో విస్తరించిది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ రవీందర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మయ్య, బౌద్ధ బిక్షు అనిల్, మాజీ ఎంపిటిసి పండరి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ గౌని పెంటయ్య, సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల నాయకుడు బాబురావు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు, మచ్చేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోనె కరుణాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి):**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి కరుణాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కరుణాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవ చేయాలని పార్టీలో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల హనుమంతు రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఊరడి రాంప్రసాద్,రాజు, కృష్ణ, ఎల్లన్న, సుదర్శన్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

### ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

### హనుమాన్ దేవాలయ నిర్మాణానికి లక్ష 51 వేలు, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 51 వేలు విరాళం





**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి):** దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గోనె ప్రతాప్ రెడ్డి 1లక్ష 51 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తా అన్నారు. అలాగే శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 51 వేలు విరాళంగా ఆలయ అర్చకులు శేషాద్రికి అందజేశారు. అనంతరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషాద్రి, ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ గోనె ప్రతాప్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని కోరారు. ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బ్రహ్మోత్సవాలకు తన వంతు సహకారం అందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పెద్దగొల్ల పాండు యాదవ్, చంద్రయ్య గౌడ్ గోపాల్ రెడ్డి నవాజ్ రెడ్డి, మల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి యాదయ్య గౌడ్, రవీందర్ గౌడ్, నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నారాయణ, శ్రీశైలం, మాధవరెడ్డి, గోంగుపల్లి రాఘవేందర్, మహేష్ గౌడ్, విష్ణు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మాణిక్యం పరమేష్ రెడ్డి, చంద్రయ్య రమేష్, రాజు, రామయ్య తదితరులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

### వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆలయ ధర్మకర్తలు నల్లగండ్ల గ్రామం,గచ్చిబౌలి డివిజన్



**శేరిలింగంపల్లి,జూన్ 01 (ప్రజాజ్యోతి):**సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా ఆలయధర్మకర్త,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ నిర్వహించారు.

కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గలో,పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు.టీపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ ముఖ్య సలహాదారులు మహమ్మద్ అలీ షబీర్ ,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ రెడ్డి,ఎమ్మెల్సీ ఎం ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్,బొంతు శ్రీదేవి,పుష్ప నగేష్ యాదవ్, కార్పొరేషన్ చైర్మన్లు కాల్వ సుజాత, జేరిపేటి జైపాల్,మెట్టు సాయి కుమార్,టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి,నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రచార కమిటి చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక దేవి ఎల్లమ్మ కళ్యాణం

ఫోటో రైటప్..

అమ్మవారి కళ్యాణం లో పాల్గొన్న జంపన ప్రతాప్..



కంటోన్మెంట్/సికింద్రాబాద్ జూన్.01 (ప్రజా జ్యోతి) బోయినపల్లి సంజీవయ్య నగర్ కాలనీ లోని శ్రీ రేణుక దేవి ఎల్లమ్మ కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ప్రత్యేక పూజలతోపాటు అమ్మవారి కళ్యాణ మహొూత్స వమ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాము లో శాందార్గిరి కుటుంబసభ్యులు శ్రీను అరుణ. దుర్గయ్య వరప్రసాద్. రవి.కిరణ్. పవన్. సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా ఎన్.నాగభూషణం రెడ్డి...





కంటోన్మెంట్/ సికింద్రాబాద్ జూన్ 01 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శ గా శ్రీ రామ క్యాటరింగ్ అధినేత,బిజెపి నాయకుడు ఎన్.నాగభూషణం రెడ్డి ఎంపికైనారు . ఈ మేరకు జాతీయ మానవ హక్కుల చైర్మన్ యం. శుభారెడ్డి,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చల్లా గీతా రెడ్డి ఎంపిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.నాగభూషణంరెడ్డి మాట్లాడుతూ.. తన మీద నమ్మకముతో అప్పుచెప్పిన బాధ్యతలను అంతఃకర్మ శుద్ధితో నెరవేరుస్తానని తెలిపారు . తనకు ఈ పదవి దక్కడం లో సహకరించిన శుభారెడ్డి,చల్లా గీతా రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే మీరు ఎల్లప్పుడూ మమ్మల్ని సంప్రదించవచ్చు ఎన్.నాగభూషణం రెడ్డి తెలియజేస్తూ బాధ్యతాయుతంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పలువురు ఆయనను సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

# పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్:జూన్ 01 (ప్రజా జ్యోతి ) పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మేడిపల్లి, వీరన్నపేట, హిమాయత్ నగర్, అమ్డాపూర్ గ్రామాల్లో నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, మంజూరు పత్రాల పంపణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎవరూ చెప్పినా తమ అభిప్రాయాలను కాకుండా నిజమైన నిరుపేద అర్హులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమన్నారు. ఎవరైనా అర్హులు లబ్దిదారుల జాబితాలో లేకున్నా వారిని గుర్తించి వెంటనే ఇళ్లు మంజూరు చేయించడం జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేదోడి సొంతింటి కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అయితే ఇళ్లు నిర్మించుకునే వారికే నిధులు విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని రకాలుగా ప్రభుత్వం నిధులు ఇళ్ల నిర్మాణం కోసం త్వరగతిని విడుదల చేస్తోందని కూడా చెప్పారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చకా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మేనేజర్ జమీల్, పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎల్గపల్లి శ్రీనివాస్ యాదవ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్, పురపాలక సంఘం అధికారులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేష్, సంధ్య, తదితరులు పాల్గోన్నారు. అయితే ఉదయం జరగాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం తరువాత జరిగింది. అప్పటి వరకు లబ్దిదారులు, అధికారులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.



# లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్ మారథాన్

చిన్నారులతో విద్యా సంకల్పం!




ఖైరతాబాద్,జూన్ 1(ప్రజాజ్యోతి) : సమాజసేవా స్ఫూర్తిని చాటుతూ, వీవైబ్ అహంప్రాన ఫౌండేషన్‌తో కలిసి 5 నుండి 12 సంవత్సరాల పిల్లల కోసం "లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్" మారథాన్‌ను విజయవంతంగా నిర్వహించింది. అందరికీ విద్య" అనే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి రిజిస్ట్రేషన్‌కు ఒక పాఠశాల బ్యాగును ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అందించారు. ఈ మారథాన్‌లో 900 మందికి పైగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్గనైజర్లు రాగా వీణ సజ్జా మరియు ప్రవీణ్ కుమార్ తంగెల్లా పకడ్బందీ ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రముఖ జ్యువెలరీ సంస్థ వేగా జ్యువెలర్స్ ఈ కార్యక్రమానికి టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, సిడ్స్ ఫామ్ కూడా స్పాన్సర్‌గా మద్దతు అందించింది. వీరి సహకారం ఈ కార్యక్రమ విజయానికి గణనీయంగా దోహదపడింది.

ఈ ఈవెంట్ సందర్భంగా, ఆర్గనైజర్లు దసరాకు రాబోయే తమ తదుపరి కార్యక్రమాన్ని కూడా ప్రకటించి, హాజరైన వారిలో ఉత్సాహం నింపారు. "లిటిల్ స్టెప్స్ బిగ్ డ్రీమ్స్" మారథాన్ కేవలం సరదాగా సాగిన ఈవెంట్ మాత్రమే కాదు, విద్య ప్రాముఖ్యతను, సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రోత్సహించిన ఒక అర్థవంతమైన కార్యక్రమం.ఈవెంట్ విజయవంతంగా ముగియగా, పాల్గొన్న వారితో పాటు వీక్షకులు కూడా చిరునవ్వులు, సంతృప్తితో నిండిన హృదయాలతో అక్కడి నుండి నిష్క్రమించారు.

# అమెరికా పర్యటనలో నవరంగ్

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

ఇండియా పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణాన్ని నివారించేందుకు ట్రంప్ కృషి పట్ల హర్షం



హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ దంపతులు విదేశీ పర్యటనలో ఉన్నట్లు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ పర్యటన భాగంగా అమెరికా రాజధాని వాషింగ్టన్ లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. గత మాసంలో ఇండియా పాకిస్తాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని నివారించేందుకు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన కృషిని షేక్ జలీల్ హర్షం వ్యక్తం చేశారు. యుద్ధం సంభవిస్తే ఇరుదేశాలు ఆస్తి, ప్రాణ నష్టం జరిగేదని దీనివలన ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందే తప్ప మరి ఏది సాధించేది లేదన్నారు. అన్ని దేశాలు సమన్వయంతో సోదర భావంతో పాటించి కలిసిమెలిసి శాంతియుతంగా ఉండాలని జలీల్ ఆకాంక్షించారు. అదేవిధంగా భారత దేశానికి పాకిస్తాన్ కు యుద్ధ నివారణకు అమెరికా ప్రభుత్వం చేసిన కృషిని అభినందిస్తూ అక్కడ ప్రజా ప్రతినిధులకు జలీల్ ధన్యవాదాలు తెలియజేశారు. వాషింగ్టన్ లోని డిసి భవనంలో ఏర్పాటుచేసిన అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్, ఇతర ప్రముఖుల విగ్రహాలకు8 నివాళు లర్పించినట్లు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ
# వేడుకలకు ఏర్పాటు పూర్తి

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేరుకలను విజయవంతం చేయండి:**

**తెలంగాణ ఉద్యమకారులు జి. నీలప్ప ముదిరాజ్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి):** ఎందరో త్యాగాల వల్ల ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క తెలంగాణ వాది ఎక్కడ ఉన్న అమరవీరులకు నివాళులర్పించి తెలంగాణ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ కోరారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద శ్రీ సాయి రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, తెలంగాణ ఉద్యమకారులు జి నీలప్ప ముదిరాజ్ తన బృందంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని





ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు జి.నీలపా ముదిరాజ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటం చేసి వారు వీర మరణం పొంది మనకు స్వరాష్ట్రాన్ని తెచ్చి పెట్టిన తెలంగాణ అమరవీరులకు ఈ ఒక్క రోజైనా వారికి మనస్ఫూర్తిగా నివాళులర్పించారని కోరారు. కావున నేడు ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నారాయణపేట క్రాస్ రోడ్ లో నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణలో పెద్ద ఎత్తున తెలంగాణ వాదులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జి నీలప్ప ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జి. నీలప్ప ముదిరాజ్, కర్రెం కృష్ణ, నాగిరెడ్డి, ప్రకాష్, అవినాష్,మల్లేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం వెంకన్న కళ్యాణ మహోత్సవం

**తంగడపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు**



**చేవెళ్ల జూన్ 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం జేష్ట మాసం గ్రీష్మ రుతువు ఉత్తరాయాణం సందర్భంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగింది. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు ప్రాంగణంలో శ్రీవారికి నేత్రపూర్వంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పురోహితులు స్వామివారీ కళ్యాణాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారి కల్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కళ్యాణ అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఇటు స్వామి వారి కళ్యాణం, అన్న సంతర్పణ కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ, పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి భరోసా

**టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, జూన్ 1 (ప్రజా జ్యోతి):** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా అని టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో పరిధిలోనివెల్దండ మండలంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి,వెల్దండ,తలకొండపల్లి,కడ్తాల్ మండలాలకు సంబంధించి 22 మందికి సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు అనారోగ్య కారణాలతో వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన 22 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన సుమారు రూ.6,66,500(ఆరు లక్షల అరవైఆరువేల ఐదు వందల) విలువైన చెక్ లను వారికి అందించినట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పంతుల నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ నాయక్,శ్రీను నాయక్,కొండల్ యాదవ్, రమేష్ నాయక్,లక్ష్మణ్,తరుణ్ స్వామి,కృష్ణ యాదవ్ లతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

## డీలర్ల సమావేశాన్ని నిర్వహించిన బెర్గ్‌నర్ ఇండియా



**హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రీమియం కుక్‌వేర్ ఆవిష్కరణలో అగ్రగామి అయిన బెర్గ్‌నర్ ఇండియా నగరంలోని తాజ్ డెక్కన్ హెూటల్ లో ప్రత్యేక డీలర్ల సమావేశాన్ని నిర్వహించింది. బెర్గ్‌నర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమేష్ గుప్తా మాట్లాడుతూ ఈ కీలక సమావేశం ఈ ప్రాంత వాణిజ్య భాగస్వాములను ఒకచోట చేర్చిందన్నారు. రిటైల్ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, తాము చేయబోయే కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలను ప్రదర్శించడానికి, భారతీయ వంటశాలల కోసం ఆరోగ్యకరమైన, అధిక-పనితీరు గల వంట పరిష్కారాలకు అందించటంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించడానికి ఈ కార్యక్రమం ఒక అవకాశం అందించిందన్నారు.

## డా.శోభన దేశ్ పాండేకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-25 ప్రదానం



**హైదరాబాద్, జూన్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు వస్తుందని తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ సెక్రెటరీ జనరల్, విద్యావేత్త జక్కుల విజ్ఞత అన్నారు. 37 ఏళ్లుగా విద్యా రంగానికి సేవలు అందించిన సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డా.శోభన దేశ్ పాండే పదవీ విరమణ సందర్భంగా టీసీసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ డి.శోభనకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2025ను పూలమాల, జ్ఞాపికతో జక్కుల విజ్ఞత, రవీందర్, డా. కె.రాధిక రెడ్డి, ప్రొ.సారా నాహిద్, వనిత మహా విద్యాలయ కార్యదర్శి ఇ.రాజేందర్ లు ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ మేనేజ్మెంట్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా.శోభనను సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**కొల్చారం( ప్రజాజ్యోతి ) జూన్ 01:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల వారి మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నాడు మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో స్నేహితుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి వేడుకలు నిర్వహించారు.వేడుక లలో బి నవీన్,రాజు యాదవ్, ప్రవీణ్ యాదవ్,మహేందర్ గౌడ్, రాము యాదవ్,రమేష్ యాదవ్, శ్రీను,ఆర్ ఆర్ రెస్టారెంట్ రాజేందర్ సత్యం తదితరులు ఉన్నారు.

# వైభవంగా ఎల్లమ్మ, మార్కమ్మ కళ్యాణోత్సవం

## పూజలు చేసిన గౌరారం వెంకట్ రెడ్డి దంపతులు

### వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఆలయాల నిర్మాణం



**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మల్కీజుగుడలో మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గ్రామదేవతలు మార్కమ్మ, ఎల్లమ్మ ఆలయాలు నిర్మించారు. ఆదివారం మార్కమ్మ, ఎల్లమ్మ దేవతల కల్యాణోత్సవం కన్నులపండుగగా వైభంవనా నిర్వహించారు. మార్కమ్మ కళ్యాణోత్సవం అర్చకుల వేదమంత్రోచ్చరణాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో గౌరారం రామ్ రెడ్డి అనసూయ దంపతులు, ఎల్లమ్మ కల్యాణోత్సవంలో గౌరారం వెంకట్ రెడ్డి సరిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి దేవతా మూర్తుల కాళ్లు కడిగారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడారు. రానున్న రోజుల్లో ఇతర దేవతా మూర్తుల ఆలయాల నిర్మాణానికి సన్నాహాలు చేపడుతున్నామని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెంకటరెడ్డి తెలిపారు. దేవతామూర్తుల అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆలయాల కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు, భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూలీ కోసమని వెళ్లి మహిళా అదృశ్యం

**యాచారం, జూన్ 01 (ప్రజాజ్యోతి):** రోజు మాదిరిగా కూలీ కోసమని వెళ్లి ఓ మహిళ అదృశ్యమైన సంఘటన యాచారం ఠాణా పరిధిలో జరిగింది. అదృశ్యమైన మహిళా భర్త దండుగుల శేఖర్ (40) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లవెల్లికి చెందిన దండుగుల శేఖర్ కు 12 ఏళ్ల క్రితం మమత అనే మహిళతో వివాహం జరిగిందని చెప్పారు. మమత కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ క్రమంలో గత నెల 30న రోజు మాదిరిగా ఉదయం కూలి పనికి వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. భర్త శేఖర్ ఆమె ఫోన్ కు కాల్ చేసిన ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉందని తన భార్యను ఇరుగు పొరుగు ఇళ్లల్లోనూ బంధువుల ఇళ్లల్లోనూ ఎంత వెతికినా ఆచూకీ లభించలేదన్నారు.

మమత గోధుమ రంగులో ఉండి 5 అడుగుల ఎత్తు ఉంటుందని లైట్ పింక్ చీర ధరించి ఉందని తెలుగు భాష తెలుసన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# చేగూర్ జూనియర్ ప్రీమియర్ లీగ్ సీజన్-5 విజేతగా ముంబై ఇండియన్స్

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, జూన్ 1 (ప్రజాజ్యోతి):** క్రీడాస్ఫూర్తి ఉట్టిపడేలా జరిగిన చేగూర్ జూనియర్ ప్రీమియర్ లీగ్ జూనియర్స్, సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ముంబై ఇండియన్స్ జట్టు విజేతగా నిలిచి, తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది.

విజేతలకు బహుమతులు ప్రదానం చేసేందుకు షాద్ నగర్ శాసనసభ్యులు గౌరవనీయులు వీర్లపల్లి శంకర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహ మరియు టోర్నమెంట్‌కు ముఖ్య స్పాన్సర్‌గా వ్యవహరించిన మంకాల శ్రీశైలం (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) పాల్గొని విజేతలను అభినందించారు.

విజేతలు, రన్నర్స్ వివరాలు:

విన్నర్ జట్టు: ముంబై ఇండియన్స్ జట్టు, కెప్టెన్ జంపుల వంశీ కృష్ణ నేతృత్వంలో అద్భుత ప్రదర్శన కనబరిచింది. విజేత జట్టుకు రూ.10,000 నగదు బహుమతితో పాటు, ప్రతిష్టాత్మకమైన విన్నర్ కప్ అందజేశారు.

రన్నర్ జట్టు: సన్ రైజర్స్ ఆఫ్ హైదరాబాద్ జట్టు రన్నర్‌గా నిలిచింది. కెప్టెన్ రేనట్ల కార్తీక్ నాయకత్వంలో ఈ జట్టు చక్కటి పోరాటం చేసింది. రన్నర్ జట్టుకు రూ.5,000 నగదు బహుమతితో పాటు రన్నర్ కప్ ప్రదానం చేశారు.

వ్యక్తిగత అవార్డుల విజేతలు:

ప్లేయర్ ఆఫ్ ది సీజన్: బలిజ రాము




బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది సీజన్: రేనట్ల కార్తీక్
బెస్ట్ బాట్స్మన్ ఆఫ్ ది సీజన్: తుగ్గుడెం వంశీ
బెస్ట్ బౌలర్ ఆఫ్ ది సీజన్: బలిజ రాము
ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్ మ్యాచ్: బలిజ రాము

ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్స్ వడ్ల వెంకట్ చారి, రేనట్ల కార్తీక్, తుగ్గుడెం వంశీ, జంపుల వంశీకృష్ణలను ఈ సందర్భంగా అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్, చంద్రపాల్, బలిజ సతీష్, పసుల బుచ్చయ్య, మాజీ సర్పంచులు గురురాజారావు, వీరేందర్, నర్సింలు, అంబటి ప్రభాకర్, కృష్ణయ్య, డీలర్లు శ్రీను, దశరథ్, మరియు వెంకట్ చారీ, మహేష్, సాములయ్య, ఆవుల శివ, పబ్బె శ్రీశైలం, పబ్బె రవి, మంచనపల్లి భాస్కర్, వేణు, రాజశేఖర్, భీమయ్య, శ్రీను, భీమేష్, నర్సిమ, నిరంజన్, నరేందర్, మీసాల శ్రీను, శ్రవణ్, సాలయ్య, రాజు, శ్రీను, నర్సిమ, ఖలీద్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ చేగుర్ గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతలో నైపుణ్యాలను వెలికితీయడానికి దోహదపడింది.

# హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

## వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు ఫౌండర్ కల్వ మనోహర్



**కల్వకుర్తి, జూన్ 1( ప్రజా జ్యోతి):** గత 40 రోజులుగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు సంయుక్తంగా నిర్వహించిన చిన్నారులకు గీతా పారాయణం కార్యక్రమం ముగింపు వేడుకలు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్ మాట్లాడుతూ ఈరోజున సనాతన ధర్మం అమెరికా యూరప్ లాంటి విదేశాల్లో ఎంతో గొప్పగా కీర్తించబడుతుంది కానీ ఇక్కడి యువత పాశ్చాత్య పోకడ పోవడం వలన సనాతన ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారు సనాతన ధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది చిన్నారులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని వచ్చే ఏడాది మరింత అద్భుతంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డిచిన్నారులకు బహుమతులు అందచేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్వ మనోహర్ సమయాన్ని డబ్బును వెచ్చించి ఎంతో మహోన్నతమైన కార్యక్రమం చేపట్టారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో అదృష్టం ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, వరలక్ష్మి, తిరుపతయ్య, బృంగి శీను, రవిచంద్ర, కొండూరు శీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, కల్వ హరి, నర్సిరెడ్డి, గన్నోజు బాబిదేవ్, బోడ యాదగిరి, చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయం కోసం కృషి చేయాలి

## వ్యవసాయం లో సాంకేతిక విజ్ఞానంను అలవర్చుకోవాలి

## వ్యవసాయ శాస్త్ర వేత్తలు శివరామన్, శాలిని, శ్రీనివాస్, పిసి మీనా

**తొగుట జూన్01 (ప్రజా జ్యోతి ):** లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పిసి మీనా, శివ రామన్, రమేష్ నాయక్, శాలిని, శ్రీనివాస్ లు పేర్కొన్నారు..వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో వారు రైతులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి లక్ష్యం తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రోజు రోజుకు వొస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులకు మెలుకువలు అందించి వ్యవసాయ అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. సైట్ లో మీ మొబైల్ నెంబర్ యాడ్ చేసుకోవడం ద్వారా వారం రోజుల వాతావరణ పరిస్థితులు ముందుగానే తెలుసుకోవడం జరుగుతుందన్నారు. హరిత విప్లవం మూలంగా రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడటం అలవాటు కావడం తో భూసారం దెబ్బతినడంతో పాటు రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం లో సేంద్రియ వ్యవసాయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.




రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. సాంప్రదాయ వరి, పత్తి, మొక్కజొన్న స్థానంలో వాణిజ్య పంటలు సాగుచేయాలన్నారు..మండల వ్యవసాయాధికారి మోహన్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు భూసార పరీక్షలు చేసుకోవాలని, తద్వారా పోషక లోపాలను సరిచేసుకుంటే మెరుగైన దిగుబడులు సాధించికోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలకు వారు సమాధానం చెప్పారు కార్యక్రమం లో ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, ఏఇఓ సాయి కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు



# పొగాకు పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలి

## పొగాకు కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి

## గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 01:** గద్వాల జిల్లాలోని రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని పొగాకు కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాటాడుతూ..రైతు కష్టపడి పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పొగాకు పంటను తీసుకురావడానికి రైతుకు తట్లు ఇవ్వకుండా, తీసుకెళ్లిన తర్వాత గేటు పాస్ ఇవ్వకుండా మరియు మీ గోదాములు నిండాయనే ఉద్దేశంతో నాణ్యతను సాకుగా చూపుతు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. అవసరమైతే పొగాకు రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి పోరాటం




చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు వెంకట్రాములు,కార్తీక్ గోపాల్ మల్దకల్,ప్రేమ్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్.కిషోర్ జన్మదిన వేడుక

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 01:** అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా లోని కిషోర్ కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సలహా దారుడు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.కిషోర్ జన్మదిన వేడుక నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ..కిషోర్ ఇలాంటి జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి ఆయుషు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో మీరు ఇంకా ఎన్నో పదవులు ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆభగవంతుడిని మనస్ఫూర్తిగావేడుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్,దళిత జర్నలిస్టుల ఫోరం సలహాదారు పాల్వాయి రంజిత్ కుమార్,జర్నలిస్టులు ఏ.శాంతి రాజు,జూలకల్లు బుచ్చన్న,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**శామీర్ పేట్, జూన్ 01,(ప్రజాజ్యోతి)** కాలంతో పరిగెత్తే రోజుల్లో 25 సంవత్సరాల తర్వాత స్నేహితుడి మృతి చెందిన కుటుంబానికి హార్దిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు. ఆదివారం శామీర్ పేట్ గ్రామానికి చెందిన వంగ మహిపాల్ రెడ్డి అకాల మరణం చెందడం తో 1999-2000 చెందిన 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సుమారు 25 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితుడు మరణించడం తో వారి కుటుంబానికి 70 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి కాలంతో పరిగెత్తే రోజుల్లో స్నేహితులు తమ స్నేహితుని కుటుంబానికీ 25 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థికంగా ఆదుకోవడం చాలా అభినందదాయకమని, మిగతా విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టాల్లో ఉన్న స్నేహితుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారన్నారు.

# సహెూద్యోగికుటుంబానికి రూ 32 వేల ఆర్థిక సాయం చేసిన టోల్ ప్లాజా యూనియన్



**ప్రజాజ్యోతి జూన్ 01(గద్వాల డివిజన్)** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని బొంకూరు గ్రామానికి చెందిన రవి పుల్లూరు టోల్ ప్లాజాలో ఉద్యోగి. ఇటీవలగుండెపోటుతో మృతి చెందడం జరిగింది. తమ తోటి టోల్ ప్లాజాసిబ్బంది స్పందించారు .ఇందులో భాగంగా ఆదివారం బొంకూర్ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రమర్శించారు. కుటుంబసభ్యులనుఓదార్చిఇబ్బందిలో ఉన్న కుటుంబసభ్యులైన రవి భార్య లోకప్రియ తల్లి చెంచమ్మ, తండ్రి రాముడులకు టోల్ ప్లాజా యూనియన్ ఎంప్లాయిస్ తరపున సేకరించిన 32వేల రూపాయలను అందజేసి.. వారికి జ్ఞాపకార్థంగా రవి ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు.భవిష్యత్ లో ఎల్లప్పుడూ రవి కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పుల్లూరు టోల్ ప్లాజా యూనియన్ నాయకులు. మద్దయ్య రాజశేఖర్ వెంకట్ రాముడు లాజర్ రాముడు రాజేష్, కళ్యాణ్ మహేష్ కుమార్ రాజా సవరన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఖుషి చిల్డ్రన్ అండ్ ఈ.ఎన్.టీ హాస్పిటల్ ప్రారంభం



**ప్రజా జ్యోతి ఎల్బినగర్ ప్రతినిధి** బాలాపూర్ క్రాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషి చిల్డ్రన్ అండ్ ఈ.ఎన్.టీ హాస్పిటల్ ను మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలాపూర్ లో అత్యధిక పరికరాలతో ఆస్పత్రి ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం నిర్వాకులు సబితా ఇంద్రారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వహకులు డా. సయ్యద్ ఇర్షద్ ముస్తఫా, డా. సయ్యద్ తమీజ్, డా. ప్రణీత్ రెడ్డి, డా. ఉమర్ మెర్జిస్, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

### యువకుడు అక్కడికక్కడే మృతి





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్01:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని నాగంపల్లి గ్రామానికి చెందిన జోగు లవకుమార్ వయసు 25 సంవత్సరాలు ఉదయం 6:30 గంటలకు తన గ్రామం నుంచి మద్దూరు కు వెళ్తుండగా మార్గమధ్యలో శ్రీ సిద్ధి వినాయక గ్యాస్ గోదాం దగ్గర ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని తలకు బలమైన గాయాలు తలగడం వలన అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని యొక్క తల్లి జోగు అనంతమ్మ యొక్క ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మహమ్మద్ ఆదిల్ భాష పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## కొమురవెళ్ళి గోశాల సందర్శన



**చేర్యాల(కొమురవెళ్ళి)మే31(ప్రజాజ్యోతి):** కొమురవెళ్ళి మల్లికార్జున స్వామి ఆలయం తోట బావి వద్ద గల గోశాలను దేవాదాయ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ అన్నపూర్ణ,సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ బుద్ధి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ గోశాల సంరక్షణ కోసం పలు సూచనలు,సలహాలుతెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ సివిల్ ఏఈ సతీష్ , జూనియర్ అసిస్టెంట్ మధుకర్, సానిటేషన్ ఇంచార్జ్ సార్ల విజయకుమార్ మరియు సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీల అమలులో...సీఎం రేవంత్ రెడ్డి

# ఘోరంగా విఫలం

**దొంగ కేసులు, దొంగ మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్**

**కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం**

**మృతుడు కనకయ్య పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిస్తాం**

**బాధిత కుటుంబ సభ్యులకు రూ 5 లక్షల చెక్కు అందజేత**

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



**వర్గల్, జూన్ - 01ప్రజా జ్యోతి :** హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం కాగా, గత ప్రభుత్వ పథకాలకు కోతలు పెడుతున్నట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి మక్తా గ్రామానికి చెందిన మృతుడు కనకయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ్ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేలూరు వెంకట్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సంతోష వెంకటేష్ తో కలసి రూ 5 లక్షల చెక్కు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభ ఘనంగా జరిగినప్పటికీ దురదృష్టవశాత్తు కనకయ్య మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కనకయ్య పిల్లలు ఆన్విక, శాన్విక లను రెసిడెన్షియల్ పాఠశాలలో చదివించడంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించగా, ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు, ప్రజల్లో ఆత్మవిశ్వాసం, భరోసా కల్పిస్తూ ప్రతిక్షణం అండగా ఉంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దొంగ కేసులు, దొంగ మాటలతో పబ్బం గడుపుకుంటుండగా, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, పంట రుణమాఫీ వంటి పథకాలు అటకెక్కినట్లు విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేయగా, జహీరాబాద్ ఆసుపత్రిలో సెల్ ఫోన్ లైటు తో చికిత్స చేయడం సిగ్గుచేటని నిలదీశారు. కాగా గత కెసిఆర్ ప్రభుత్వానికి భిన్నంగా ఆసుపత్రుల్లో మందులు, సూదులు, డీజిల్ లేకపోవడం కాంగ్రెస్ పాలన తీరుకు అద్దం పడుతుందని ఎద్దేవా చేశారు. అయితే గజ్వేల్ లో రూ 30 కోట్ల వ్యయంతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రి ప్రారంభించగా, వినియోగంలోకి తేవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు బాధపడుతూ మార్పు కోరుకుంటుండగా, ఐదేళ్లపాటు ఈ దరిద్రపు పాలన తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, వేలూరి కృష్ణారెడ్డి, భీమ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, లింగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సమన్వయకర్త హరినాథ్ రెడ్డి,**

**ధారూర్ జూన్ 01(ప్రజా జ్యోతి )** శ్రీ సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం,కేరెల్లిలో గత 34 రోజులుగా నడుస్తున్న శ్రీ సత్యసాయి బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశము ఆదివారం శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం కేరెల్లిలో జరిగింది.అయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత 34 రోజులుగా విద్యార్థులు యోగ,మెడిటేషన్ సంగీతం ,తెలుగు చదవడం రాయడం,గణితం బేసిక్స్ కాలిగ్రఫీ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ మొదలైనవి విద్యార్థులు నేర్చుకోవడం సంతోషకరమని వీటితో పాటుగా క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగొచ్చని అన్నారు.ప్రతి ఆదివారం జరిగే బాలవికాస్ తరగతులలో వివిధ అంశాలు నేర్పించడం





జరుగుతుంది క్రమం తప్పకుండా వస్తారు వారికి క్రమశిక్షణ కనబడుతుందని అన్నారు.కావున పిల్లలను తప్పకుండా బాలవికాస్ తరగతులకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్నటువంటి అంశాలను ప్రదర్శించడం జరిగింది.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి,తాండూర్ కన్వీనర్ శ్రీ వీరేశం,కేరెల్లి కన్వీనర్ శ్రీ రామకృష్ణారెడ్డి యాలాల కన్వీనర్ వీరేశం కేరెల్లి కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం,ప్రేమ్ కుమార్,అనంత రెడ్డి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు శ్రీ సిద్దయ్య ,శ్రీనివాస్, మల్లేశం శ్రీకాంత్,వంశీధర్ రెడ్డి,సేవాదళ్ సభ్యులు సాయి, రాజేందర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నరేష్,సంజీవరెడ్డి,మనోహర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,బాలవికాస్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మమ్ములను అవమానిస్తే ఊరుకోం

# ఆగ్రహం వ్యక్తం చేసిన దళితులు

**దళితులకు మద్దతుగా బెల్కటూరుకు తరలి వెళ్లిన ప్రజా సంఘాలు**

**నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం**

**సిపిఎం, కేవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ప్రకటన**



**తాండూర్ జూన్ 1ప్రజా జ్యోతి :-** మమ్ములను ఇలాగే అవమానిస్తే ఇక ఊరుకునేది లేదంటూ ప్రజాసంఘాల నాయకులు అగ్ర కులస్తులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్యలు మాట్లాడుతూ తాండూర్ మండలం, బెల్కటూరు గ్రామములో పెళ్లి వేడుక అనంతరం నిర్వహించే ఊరేగింపు ( భరత్) నిర్వహించే క్రమంలో దళితులను అవమానించిన అగ్రకులస్తులకు వ్యతిరేకంగా దళితులకు మద్దతుగా కెవిపిఎస్, సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దతుగా నిలిచారు. బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం జరిగిన రోజు (భరత్ ఊరేగింపు) నిర్వహించే క్రమంలో అడ్డుకొని, దళితులపై నోటికొచ్చినట్లు మాట్లాడి అవమానించడం బాధాకరమన్నారు.



అంతేకాకుండా కులం పేరుతో దూషించి, దాడి చేసిన అగ్రకుల దూరహంకారులపై వెంటనే ఎస్సి,ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వగ్రామంలో దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,

17 ప్రకారం కువివక్షతను నిషేద్దాం,

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్న నేటికీ కూడ ఆ గ్రామాన్ని డీఎస్పి, సబ్ కలెక్టర్ ఎందుకు సందర్శించలేకపోయారని ప్రశ్నించారు. అదేవిదంగా ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదనేది ఇప్పుడు అర్థం అవుతుంది అన్నారు . దళిత, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం రోజు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జె నరేష్, మానెప్ప, వెంకటేష్, గ్రామ యువకులు వినయ్ కుమార్, జె వెంకటేష్, నవీన్ కుమార్,యం అశోక్,యం నవీన్ కుమార్,జి మధు,యం మహేష్, బిచ్చప్ప సైదులు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 9న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి శివారెడ్డి**

**నాగర్ కర్నూల్, జూన్ 01ప్రజా జ్యోతి**

జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ,రామకృష్ణ టాకీస్ రోడ్డులోని శోభ ఆప్టికల్ లో ఈ నెల 9న, (సోమవారం) ఉదయం 09గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి



పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్ నాగర్ లోని లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు జిల్లా ఆస్పత్రిలో రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు,ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కు 9440454284-8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

**నాగర్ కర్నూల్, జూన్ 01 ప్రజా జ్యోతి** విద్యార్థులు ఆధునిక కాలానికి అనుగుణంగా పోటీ తత్వాన్ని అలవార్చు కోవాలని హెచ్. బసవలింగం,ఏ.చంద్రశేఖర్ లు తెలిపారు.పాలెం గ్రామంలోని శ్రీ టి.ఎస్.ఎం హైస్కూల్లో గత 29 రోజులుగా విద్యార్థులకు 1991-1996 బ్యాచ్ పూర్వవిద్యార్థులు నిర్వహిస్తున్న చిత్రలేఖనం, భారతీయ సంస్కృతి,సంప్రదాయలు కార్యక్రమం ఆదివారం ముగిసింది.ఈసందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందచేశారు.శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు,వేసవి శిబిరం దృపపత్రాలు అందచేసి






కార్యక్రమానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సురేష్ బాబు ,తిరుపతయ్య,చంద్రశేఖర్, మధుసూదన్,బుచ్చయ్య,ప్రమోద్ కుమార్,జగత్ రెడ్డి,రాములు,జి.నర్సింహారెడ్డి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి"భూభారతి"సదస్సులు

**మల్దకల్ జూన్ 1(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మల్దకల్ మండలంలోని ఈ నెల 3వ,తేదీ నుండి 16వ,తేదీ వరకు గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణి తెలిపారు.3న శేషంపల్లి, పాల్వాయి,4న,కుర్తిరావులచెరువు, అమరవాయి,5న తాటికుంట, బూడిదిపాడు,6ననాగర్ దొడ్డి, బిజ్వారం,9న విఠలాపురం, నేతువానిపల్లి,10న మల్లెందొడ్డి, సద్దలోనిపల్లి,11నఎల్కూరు, మద్దెలబండ,12న ఎద్దులగూడెం, ఉలిగేపల్లి,13న చర్ల గార్లపాడు, అడవి రావులచెరువు, 16న,మల్దకల్ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# డిగ్రీ అడ్మిషన్లకు ఈనెల 8 చివరి తేది




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 01 (ప్రజా జ్యోతి):** డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు దోస్త్-2025 ద్వారా రెండో విడత రిజిస్ట్రేషన్ ఈనెల 8 వరకు చేసుకోవచ్చని మఖ్తల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ తెలిపారు. అనంతరం రెండో విడత ప్రచారానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోనని వారు, మొదటి విడతలో సీట్లు పొందని వారు రెండవ విడత ద్వారా సీట్లు పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారు వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు.

# రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా యం.పి.మల్లు రవి

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, జూన్ 01ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా.మల్లు రవి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ

రాజేష్ రెడ్డి ఆదివారం గాంధీ భవన్ లో యం.పి మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్ -జూన్ 01 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ప్రధాన సమావేశ భవనంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా కోరారు.

# రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

**గుడిపల్లి ఏ ఈ ఓ**

**నాగర్ కర్నూల్, జూన్ 01ప్రజా జ్యోతి** గుడిపల్లి రైతు సోదరులు రైతు గుర్తింపు కార్డుకు నేడు (02.06.2025) గుడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తుచేసుకోవాలని ఏ.ఈ.ఓ ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. ఉదయం 9 గంటలకు రైతులు ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకు లింక్ ఉన్న ఫోను తమ వెంట తీసుకొని రావాలని కోరారు. ఈ గుర్తింపు కార్డుతో రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్,పంటల బీమా పథకాలు అమలు చేయబడతాయని అన్నారు.

# నేడు నర్వ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**నర్వ జూన్ - 01ప్రజా జ్యోతి :** నర్వ మండలం లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం పర్యటించనున్నారు. 2:00 గంటలకు నర్వ మండల పరిది లోని రాంపూర్ గేటు లంకాల నందు కోయిల్ సాగర్ ఫేజ్ 1 పంపు హౌజ్ నుండి నీటిని విడుదల కార్యక్రమం,మధ్యాహ్నం 03:00 గంటలకు నాగిరెడ్డి పల్లి లో 3:30 గంటలకు బేక్కర్ పల్లి గ్రామం లో నూతనముగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష చేయనున్నారు. జిల్లా,మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రింట,ఎలక్ట్రానిక్ మీడియా ,డిజిటల్ మీడియా విలేకరులు పాల్గొనాలాని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ పేర్కొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు**

**గురువులకు ఘన సన్మానం**

**కౌడిపల్లి ప్రజజ్యోతి జూన్ 1** ఆనాడు విద్యా నేర్చుకున్న విద్యార్థులు పాతికేళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. నాడు విద్యార్థులు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు చెప్పిన గురువులు మోహన్ రెడ్డి, టీఎన్ ప్రభాకర్, కే రాములు, పుండరీకంగౌడ్, నీరజ, పెంటయ్య లకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ఉపాధ్యాయులకు నిజమైన గురుదక్షిణ అని తెలిపారు. ఆనాడు క్రమశిక్షణతో విద్య నేర్చుకున్న ప్రతి ఒక్కరు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ జీవితంలో ఉన్నతంగా స్థిరపడ్డారని ఇది సంతోషదాయకమన్నారు. తోటి స్నేహితులకు వీలైనంత సేవ చేయాలని, సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లల్ని సైతం ఉన్నత చదువులు చదివించాలని, చదువుతూనే సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించి గురువులను సన్మానించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం కలుసుకొని ఒకరికి ఒకరు స్నేహంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చంద్రం కృష్ణ గౌడ్, సంతోష్ కుమార్, మల్లేష్, పోచాగౌడ్, బిక్షపతి, రమేష్, ప్రవీణ్ కుమార్, శరత్, సౌమ్య, బిక్షపతి, శంకర్ గౌడ్, మంజుల, సంతోష, స్వప్న, రుబీన, మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మ్యూజికల్ చైర్, ఇతర క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

# చిన్నారిని ఆశీర్వాదించిన శ్రీనివాస్ రెడ్డి



**తొగుట జూన్ 01 (ప్రజా జ్యోతి ):** నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. తోగుట.. తోగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట కాంగ్రెస్ నాయకుడు బెజ్జనమైన అనిల్ అనిత కుమర్తె నూతన వస్త్రాలంకరణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాందారి లత నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ సిలువేరి రాంరెడ్డి,పాగల కొండల్ రెడ్డి,కిష్టయ్య,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి,సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ గౌడ్,నాయకులు నిరంజన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,బి స్వామి,ప్రవీణ్,రవి,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు...

# డోలరోహణ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి



**బషీరాబాద్ జూన్ 01 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కంసన్ పల్లి ( బి) మాజీ సర్పంచ్ అనురాధ వెంకట్ రెడ్డి మనుమడు డోలారోహణ కార్యక్రమం ఆదివారం రోజు ఎన్ ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ మహేందర్ రెడ్డి. సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పచులు భీమయ్య. అనురాధ. విష్ణువర్ధన్ రెడ్డి, శెంకర్ రెడ్డి. వెంకటయ్య. వెంకట్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ కార్యదర్శిగా అందే అశోక్ ఏకగ్రీవ ఎన్నిక..



**చేర్యాల మే31(ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) చేర్యాల మండల 13వ మహాసభలు షాదీఖాన ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈమహాసభలో సీపీఐ చేర్యాల మండల కార్యదర్శిగా అందె అశోక్ ను 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిలుగా కత్తుల భాస్కర్ రెడ్డి, రామగల్ల నరేష్, కోశాధికారిగా నంగి కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా పొన్నబోయిన మమత, ఈరి భూమయ్య, పోషబోయిన పరమ శేఖర్, గూడెపు సుదర్శన్, ఆవుశర్ల కృష్ణ, బండారి సిద్ధయ్య, సత్తాల మహేష్, కర్రె ఆంజనేయులు, అరిగే కావ్య, బంగారు ప్రేమ్ కుమార్, పోన్నబోయిన శ్రీనివాస్, నంగి సత్తయ్య, కడుదూరి పుల్లారెడ్డి, దండబోయిన కనకయ్య, చిగుళ్ల నాగరాజు, బూర సీతారాములు, ఎగుర్ల ఎల్లయ్య, మనేపల్లి కిష్టయ్య, శెట్టె శ్రీకాంత్, ఇమ్మడి శ్రీనివాస్,బండారి నర్సయ్య, గజ్జల సురేందర్, చుంచు అశోక్, ఎండి యాసీన్, సిద్ధిరాం భద్రయ్య, మీనుగు బాలరాజు 28 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, 261 పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, చేర్యాల పట్టణంలో అగ్నిమాపక స్టేషన్ ఏర్పాటు చేయాలని, పలు స్థానిక సమస్యలపై సభలో తీర్మానం చేశారు. ఎన్నికకు కృషిచేసిన సిపిఐ సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, చేర్యాల ప్రాంత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటి నుండి 20వరకు రెవెన్యూ సదస్సులు

### వెల్లడించిన తాహాశిల్దార్ తారా సింగ్



**తాండూర్ జూన్ 1ప్రజా జ్యోతి :-** రేపటినుండి ఈ నెల 20వరకు భూభారతి చట్టము పై రైతులకు అవగాహన కల్పించెందుకు రెవెన్యూ సదస్సులు ఉంటాయని తాండూర్ తహశిల్దార్ తారాసింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రెండు గ్రామాల వారిగ రెవెన్యూ సదస్సులు ఉంటాయని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించడం కోసం మండలాన్ని రెండు టీములుగా విభజించడం జరిగిందని చెప్పారు ఒక టీం లో తహశిల్దార్ తారా సింగ్ కాగా, రెండవ టీంలో ఉప తహశీల్దార్ లలితా పాల్గొంటారని చెప్పారు. రైతులు భూసస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు అయితే తగిన ఆధారాలతో రెవెన్యూ సదస్సు దృష్టి కి తీసుకురావాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు దరఖాస్తులు చెసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకులు నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 01:**

నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు నరేందర్ తండ్రి మంగ్య నాయక్ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆదివారం బచ్చు రాజ్ పల్లి గ్రామానికి చేరుకొని నాయకులు నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు సంపత్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిజ్,పిఎసిఎస్ చైర్మన్ లు చంద్రం,బాపిరెడ్డి,,మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, బచ్చురాజ్ పల్లి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నాగరాజు,రంజిత్ గౌడ్, స్వామి గౌడ్, లచ్చపేట రామ గౌడ్, నాయిని లక్ష్మణ్, మహేష్, ఫాజిల్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి





**నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి,వేగవంతంగా పనులు చేపట్టాలని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఎల్లమ్మ గూడా, వడ్డేపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ నిర్మాణాల కలను నిజం చేస్తూ, పేదలకు నిజమైన న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇది కేవలం నిర్మాణమే కాదు, పేదల గౌరవానికి నిదర్శనం అని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పున:ప్రారంభం కావడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పేద కుటుంబాలకు ఆదరణ లభించనుందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, జూన్ 01 : (ప్రజాజ్యోతి)** పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు మనవరాలు తొట్టెల కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, సయ్యద్పల్లి వెంకటయ్య, దోమ మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, మాజీ సర్పంచులు రాజిరెడ్డి, జగన్, వెంకటయ్య, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రవి, ముకుంద శేఖర్, మీదిగడ్డ శ్రీనివాస్, రాయల వెంకటయ్య, నారాయణ, కృష్ణ, సంతోష్, బలాల తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాల అలంకరణ






**మోమిన్ పెట జూన్ 1 ప్రజా జ్యోతి** తల్లిదండ్రులకు పిల్లలు అపురూపమైన ప్రేమ కలిగి ఉండడం ఆప్యాయతతో పెంచుకోవడం వారికి చదువులు నేర్ప టం తల్లిదండ్రుల బాధ్యత ఉంటుందని మనకందరికీ తెలుసు పిల్లలకు వస్త్రాలంకరణ ( పుట్టు పంచలు పుట్టొల్లెలు) చేయడం మన సాంప్రదాయాన్ని బట్టి తల్లిదండ్రులు చేయడం ఆనందకరమని అన్నారు మోమిన్పేట్ మండల పరిధిలోని బి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో దుర్గం చెరువు గ్రామానికి చెందిన కీర్తిశేషు లైన నర్సింలు భార్య యాదమ్మ మనుమండ్లు మనుమరాలు తండ్రి పల్లె అశోకుతల్లిపల్లెనాగలక్ష్మిపిల్లల పౌర్ణ శ్రీ, ఉషోదయ్ అభిజిత్ పిల్లలకు వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని అంగారంగా వైభోగంగా నిర్వహించారురక్తసంబంధీకులుబంధువులుస్నేహితులుగ్రామాపెద్దలు గ్రామ ప్రజలు హాజరై పిల్లల వస్త్ర అలంకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు పురోహితులు మంత్ర ఉచ్చారణలతో కార్యక్రమాన్ని జరిపారు అందరూ పిల్లలను ఆశీర్వదించి పిల్లలకు తెచ్చిన బహుమతులను అందజేశారు అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించి వెళ్లారు.

## రైతులకు ఆధునిక సాంకేతికత రకాల విత్తనాలపై అవగాహన

### వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే కీలక అంశాలు

### సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పై అవగాహన




**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) 01 జూన్** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వివిధ ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని పోతాన్పల్లి మరియు అచ్చంపేట గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి తెలిపారు. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం, రైతులకు ఎఫ్ పి ఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తూ, వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన మరియు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డా ఉదయ్ కుమార్ ,

డా ప్రసన్న హెూలజ్జర్ , నబీపీజీర్ శాస్త్రవేత్త, డా అప్పా రావు, మాసాయిపేట ఏటీఎం కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరైన మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా

### మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 01:**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్ నర్సాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక పరమేశ్వరి దేవత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీ రేణుక పరమేశ్వరి దేవాలయ నిర్మాణ దాత,మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ పబ్బా మహేష్ గుప్త ను ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ శ్రీ రేణుక పరమేశ్వరి అమ్మవారి దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామమాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,వాల్దాస్ అరవింద్ గౌడ్,నాని,పబ్బ మహేష్ గుప్తా,యువసేన సభ్యులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# వారం రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తాం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )01 జూన్-:** వారంలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.కొల్చారం మండలం పొతంశెట్టిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు.ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2 లక్షల 95 వేల 703 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 70 వేల 815 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 573 కోట్ల 60 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు.వానాకాలం 2024 వరి ధాన్యం కొనుగోల్లలో సుమారుగా 12872 మంది రైతుల నుండి 53659 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 బోనస్ చొప్పున మొత్తం 26.83 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని వివరించారు.ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తికావస్తుందని రైతులు ఎవరు ఆదైర్య పడవద్దని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు. సీఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 01 :** సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఆదివారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి మరియు రంగంపేట్ గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనా సేకరణ విధానం మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలను వివరించారు. అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలైన కేఎన్ ఏమ్ 1638, ఆర్ఎన్ ఆర్ 15048, జె జి ఎల్ 24423, కేఎన్ ఏమ్ 118, ఆర్ఎన్ ఆర్ 28361 సాగు చేసుకోవాలి అని సూచించారు. మరియు వరి పంటనీ నష్టపరిచే కాండం తొలుచు పురుగు నివారణ గురించి నారు మరియు ప్రధాన పొలంలో యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది. అలాగే రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట పంటలైన జిలుగు, జనుము, జీవన ఎరువులైనా పి. స్. బి వాడుతూ అధిక దిగుబడి పొందవచ్చని వివరించడం జరిగింది. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయంలో జీవామృతం, బీజామృతం పాత్ర గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు రైతులకు ఏఫ్ పిఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. అలాగే వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డా. ఎన్. ప్రతాప్ రెడ్డి , ఎన్ బీపీజీఆర్ శాస్త్రవేత్త డా,, పి. ప్రనుష , ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త డా,, బసవరాజు, కొల్చారం మండల ఏవో శ్వేత మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

### శివ సత్తుల పూనకాలు

### పోతారాజుల విన్యాసాలు





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 01 :** అమ్మ మమ్ము దీవించు తల్లి అంటూ గ్రామ దేవతలకు అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. ఆదివారం హవెలి ఘనాపుర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో గ్రామ దేవతలైనా పోచమ్మ, ముత్యాలమ్మ లకు పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకొని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ అమ్మ వార్లకు సమర్పించారు. శివసత్తు ల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు, బాజ బజంత్రీల మధ్య ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నత్త నడకన రోడ్ విస్తరణ పనులు

### వాహనదారులకు తప్పని తిప్పలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 01:** చండి గ్రామం నుండి అనంతారం చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన నడుస్తుండడంతో వాహనదారులకు తప్పని తిప్పలు,, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును కోరిన బీజేపీ నాయకులు,శివ్వంపేట మండలంలోని చండి గ్రామం నుండి రెడ్యా తాండా,గోమారం,లచ్చిరెడ్డిగూడెం,నవాబ్ పేట్ గ్రామాల మీదుగా అనంతారం చౌరస్తా వరకు వెళ్తున్న రెండు వరుసల రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నందున ఆయా గ్రామాల ప్రజలు తరచు రోడ్డు ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్నారని,ఇటీవలే కురుస్తున్న వర్షాలకు మట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయి చాలా ఇబ్బంది అవుతుందని,రెండు వరుసల రహదారి విస్తరణకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ నుండి నిధులు గత రెండు సంవత్సరాల క్రితమే విడుదలయ్యాయని,ఈ రోడ్డు పనులు ప్రారంభించి దాదాపుగా పదిహేను నెలలు కావస్తున్న కాంట్రాక్టర్,అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు మాత్రం నత్త నడకన సాగుతున్నాయని వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తిచేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు,అశోక్ సాదుల,ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కి వారి నివాసానికి వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నాయకుల వినతి మేరకు రఘునందన్ రావు గారు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని మాట్లాడడం జరిగింది. ఈ



కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపట్లోళ్ల వెంకట్ రెడ్డి,కాశ ఆంజనేయ చారి,ఆకుల మల్లేష్,పవన్,సూర్య,తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మైనంపల్లి

### నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ ( ప్రజాజ్యోతి ) జూన్ 01:** మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసి బోనమెత్తారు.మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సంఘం ఉత్సవ సభ్యులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను శాలువా తో సన్మానించి మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టి జగపతి,నల్లాల విజయ్, బోనగిరి శేఖర్, గడ్డమీది కృష్ణ గౌడ్, బట్టి. ఉదయ్, అశోక్, కొండా శ్రీనివాస్, నర్సిములు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 38 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### భావోద్వేగానికి గురైన పాత మిత్రులు



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) 01 జూన్** మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం కనులవిందుగా సాగింది. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కలుసుకున్న తమ బాల్య స్నేహితులను చూసి పూర్వ విద్యార్థులు పరవశించిపోయారు.

6 నుంచి 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న ఈ స్నేహితులు 39 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే చోట చేరి, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుంటూ ముచ్చటించుకున్నారు. తమ చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి తమ పాఠశాల, ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, విద్యా విధానం తమను జీవితంలో ఉన్నత స్థానాలకు చేర్చాయని వారు సంతోషంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువుల గొప్పతనాన్ని కొనియాడారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు కోదండ కృష్ణ గౌడ్, అంగడిపేట సుధాకర్ గౌడ్ , నాలాచెరువు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట్ గౌడ్, హనుమద్రి శ్రీనివాస్ గౌడ్, మెడికల్ శ్రీనివాస్, మైసయ్య, నర్సింలు, శ్రీనివాస్, యాదగిరి, మజార్, అన్వర్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కలయిక వారి మధ్య పూర్వపు అనుబంధాన్ని మరింత బలపరిచింది.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**అందోలు, జూన్01, (ప్రజా జ్యోతి):** 1998-99 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అపూర్వంగా కొనసాగింది. జోగిపేట స్వామి వివేకానంద పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాతిక సంవత్సరాల అనంతరం కలుసుకోవడంతో ఆ వేదిక సంతోషాల నిధిగా అలరించింది. జోగిపేట దగ్గరలోని చాముండేశ్వరి క్షేత్రం వద్ద గల ఓ ఫంక్షన్ హాలు ఈ మెరిసిన పాత జ్ఞాపకాల కలబోతకు వేదిక అయ్యింది. కార్యక్రమానికి హాజరైన గురువులకు విద్యార్థుల బృందం సాదర స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, గురువుల పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. పాతిక సంవత్సరాల క్రితం తమ భవిష్యత్తును తీర్చిదిద్దే చదువు పాఠాలు పంచుకున్న వారు ఈ అపూర్వ కలయికలో తమ తమ జీవిత పాఠాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఉపాధ్యాయులు గురుశిష్యుల అవినాభావ సంబంధాన్ని కొనియాడారు. ఒడిదుడుకుల జీవన యానంలో జీవిత పాఠాలు గడించిన మీరు మీమీ పిల్లలకు మంచి మార్గదర్శకులుగా నిలవాలని, క్రమశిక్షణతో కూడిన ఆధునికతను పిల్లలకు అందించేందుకు కృషి చేయాలని, ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండడం అలవర్చుకోవాలని, విలువలతో కూడిన ఆధునికత అలవడినపుడే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని మరో మారు తమ పూర్వ విద్యార్థులకు జీవిత పాఠాలను బోధించారు. అలనాటి జ్ఞాపకాలతో ఆనందభరితంగా సాగిన కార్యక్రమం మరిన్ని మధురానుభూతులను తమ జీవితాల్లో జోడించిందని పూర్వ విద్యార్థులు చెప్పుకొచ్చారు.